

# అందని తారకలు

ప్రభ

ఆకాశం అందమైన జరీపూల చీర, మెరిసి పోతున్నది కృష్ణపక్షపు తదియ చంద్రుడు కొబ్బరిచెట్ల చాటు నుంచి తొంగి చూస్తున్నాడు క్రీగంటి చూపులతో తారకలను ఊరిస్తూ క్రింద సిడల్ని పరుస్తున్నది పల్చటి వెన్నెల కాంతి.

తళుకులీనే తారకలనే తన్మయత్వంతో తిలకిస్తున్న రత్నమాల 'ఎంత అందంగా వుంది ఆకాశం' అనుకుంది 'అవి అందుతాయా?' తమకంగా వాటినే చూస్తూ గాఢంగా నిశ్వసించింది మళ్ళా. వాటిని అందుకోవాలని పసితనంనుంచీ కలలు గంటున్నావు మరి ఇంతవరకు ఎన్ని అందుకోగలిగావు? మనసులో మరోమనిషి చిలిపిగా ప్రశ్నించింది.

'అవి అందుతాయా పిచ్చిదానా!' మళ్ళీ హెచ్చరించింది అంతరాత్మ. మనిషిని ఆశలు ప్రలోభ పెట్టినట్లే ఈ నక్షత్రాలు ఆకాశంలో అందనంత దూరంలోవుండీ మనసుని ఊరిస్తాయెందుకో? తీరని కోరికలూ ఇలాగే ఊరిస్తాయి మనిషిని నాలాగా, అనుకోగానే గుండెల్ని ఎగదన్నుకుంటూ దుఃఖోద్వేగం పొంగుకొచ్చింది, రత్నమాలకు

అసలు కోరికలంటూ వుండకపోతే మనిషికింత దుఃఖం వుండదేమొ! మనిషంటేనే కోరికలపుట్ట, తన కోర్కెలకు ఆనకట్ట పడితే ఆ మనిషి దుఃఖం వర్ణనాతీతమే. తన కోర్కెలెప్పుడూ వీగి పోతూనే వున్నాయి.

చిన్నప్పుడు ఇరుగు పొరుగు పిల్లలతో సరదాగా ఆడుకోవాలని ఉబలాటపడే రత్నమాలకు 'ఆటకు వెళ్ళావంటె చంపేస్తాను' అనే తండ్రి గర్జింపులు ఆటలనే ప్రవాహానికి అడ్డుపడే పరికి బెదురుతూ వెళ్ళి కిటికీలో కూర్చొనేది పుస్తకం పట్టుకుని చేతులు పుస్తకాన్ని పట్టినా, ఆ పిల్లమనసు బైట ఆడుకునే పిల్లలమీదే కేంద్రీకృతమై వుండేది. వాళ్ళు ఉత్సాహంగా అరుస్తూ గెంతుతూ పచ్చాకు ఆడినా దొంగాట ఆడినా, ఒక్కసారంటె ఒక్కసారి వాళ్ళలో నేనూ చేరి ఆడితే ఎంత బాగుండును అనుకునేది దిగులుగా.

చిన్నప్పటునుంచీ పిల్లలకు డిసిప్లిన్ అలవాటు చేయాలనే తండ్రి తనకూతుర్ని ఎక్కడికీ వెళ్ళనిచ్చేవాడు కాదు. అల్లరి

అల్లరి పిల్లలతో చేరి తన కూతురుకూడా చిల్లరిపిల్లయి పోతుందేమో అని ఆ తండ్రి భయం. బడి, ఇల్లు తప్పించి మరెక్కడికి వెళ్ళాలన్నా ఒప్పుకునేవాడు కాదు. తండ్రి ఊళ్ళో లేడు కదా అనే ధైర్యంతో తల్లిని బ్రతిమాలి బ్రతిమాలి ఆటకు వెళ్ళేది రత్న. కాని ఆ పిల్ల దురదృష్టమో ఏమో ఆటమీద మోజు తీరకుండానే తండ్రి కంఠస్వరం వినిపించేది. అంతే ఆకులా కంపించిపోతూ వచ్చి యింట్లో పడేది కాని వెనక్కాలే దూసుకొచ్చిన తండ్రి నిర్దాక్షిణ్యంగా హింసిస్తుంటె ఆయనచేతిలో బెత్తం ఊడలాక్కుని అవతల పారేసి, ఇంక ఆ యింట్లో ఒక్కక్షణం ఉండకూడదు అని పారిపోవాలనుకునే రత్న అంత సాహసం మాత్రం చేయలేక పోయేది. నేను పారిపోతే అమ్మ నాకోసం బెంగపెట్టుకుని చచ్చిపోతుంది. అంతకంటె ఈ బాధని భరిస్తూ బాగా చదువుకుని ఉద్యోగంచేసి అమ్మని నా దగ్గరకు తీసుకుపోతాను, అనుకునేది, తన కడ్డొచ్చి తనమీదపడే దెబ్బలను ఒక్కోసారి తల్లి భరిస్తుంటే చూడలేక.

'నేను చెప్పలేదూ నాన్నగారొస్తారు కొడ్తారు' అని కదుము కట్టిన దెబ్బలకు కొబ్బరినూనె రాస్తూ చాటుగా కళ్ళు తుడుచుకునేది తల్లి.

'నాన్నకింత కోపమేమిటి ?' అనుకునేది. ఎప్పుడైనా నాయనమ్మ 'మీ నాన్నకి ముక్కుమీదే వుంటుంది కోపం' అని మురుస్తూ చెప్తుంటె రత్నకి వళ్ళు మండిపోయేది. 'నాన్నగారి అకారణ కోపానికి నేను అమ్మా గురౌతుంటాము నీకేం బాధ నాయనమ్మా.' అనుకునేది ఏవగింపుగా. తన చదువు అర్ధాంతరంగా ఆగిపోవడానికికూడా ఈ నాయనమ్మే కారణం అనికూడా తెలుసు రత్నకి.

ఎదురింటి చౌదరిగారమ్మాయి సంగీతం చెప్పకుంటుంటె నూ నేర్చుకుంటానని రాగాలు పెట్టేది. తండ్రి పేరు చెప్తేనే ఆ అమ్మాయికి కళ్ళల్లోంచి దడ వస్తుంది ఆయన నును పట్లా చెయ్యెత్తికొట్టకపోయినా కళ్ళెర్ర చేసి తీక్షణంగా చూస్తే చాలు భయంతో ఆపాదమస్తకమూ కంపించిపోయేది. గొంతులో తడి ఆరిపోయేది. తనకేది కావల్సి వచ్చినా తల్లిదగ్గరే ప్రాధేయపడేది. తల్లి నిస్సహాయురాలని ఆ యింట్లో ఆవిడ మాటకి చేతకి విలువ వుండదని, జీతం బత్తెంలేని వో నౌకరులా పడివుండటమే ఆమె కర్తవ్యమని తెలిసినా తన కోర్కెను తల్లిదగ్గరే బైట పెట్టేది.

తనింకా మాట ముగించే లేదు ఆ పక్కనే జపం చేసుకునే నెపంతో కూర్చునివున్న నాయనమ్మ గయ్ మంటూ లేచింది 'నీకు పాటలు కావల్సి వచ్చాయా పాటలు' అని వెటకారంగా సాగదీస్తూ ఆ రోజు ఇలాగే గాలిదుమారంలా చుట్టేసింది. తను స్కూలుకి బైలుదేరుతుంటె 'ఎక్కడికే బైలుదేరావు? ఇంటా వంట లేని పనులుచేసి మాకు తలవంపులు తేవాలనా? పెద్ద మనిషైన పిల్ల తైమంటూ సానిపాపలా వీధుల్లో ఊరేగడం మనవంశంలోనే లేదు. ఈరోజుకి మహ్వాకర్త్రివి బైలుదేరావు వుద్ధరించడానికి' అని ఎడాపెడా దులిపేస్తుంటె కొయ్యబొమ్మలా నిల్చుండిపోయారంతా. వీధుల్లో జనం తొంగి తొంగి చూస్తుంటె రత్నమాలకు సిగ్గుతో ప్రాణం పోయినట్లనిపించి తల దించుకుని లోపలకెళ్ళి పోయిందంతె. మళ్ళీ ఆ గడప దిగడానికి ప్రయత్నించలేదు. గదిలో ముడుచుక్కూర్చున్న రత్నదగ్గర కొచ్చి తలనిమురుతూ 'మన అదృష్టంలో లేనిదానికోసం ఆక్రోశిస్తూ కూర్చుంటె లాభం ఏమిటమ్మా ? అవకాశం లేని చోట ఆశలు పెంచుకోకూడదమ్మా' అని తల్లి అనునయిస్తుంటె రత్నకి దుఃఖం ఆగిందికాదు. 'ఇప్పుడు కాని కోర్కె ఏం కోరానని ? ఇంట్లో ఖాళీగా కూర్చునే కన్న సంగీతం నేర్చుకుంటె మంచిదికదా, అని అడిగాను. అంతేకదూ దానికే అంత రాద్ధాంతమా' తల్లి ఒళ్ళో మొహం దాచుకుని కరువుతీరా ఏడ్చేసిందా పిల్ల.

'నీవు స్కూలు ఫైనల్దాకా చదవక పోవడమే మంచిదైంది' కొంటెగా నవ్వుతూ వెక్కిరించేవాడు గణపతి

'ఏందుకనబ్బా' దిగులుగా చూసేది రత్న.

'నేనూ స్కూలుఫైనే అయితే జోడు కుదిరేదుగ మరి నేను స్కూలుఫైనల్ గాడిని చేసుకోను ఏ. బి. ఏ. వో, ఎమ్. ఏ. వో తీసుకురండి అని కలా యిస్తావు.'

'ఛీ పో' పైకి నవ్వినా, మనసులో కనీసం ఎస్సల్సీ అయినా పూర్తి చేయలేక పోయాను' అనుకునేది బాధగా.

గణపతి తండ్రి, రత్న తల్లి పెత్తండ్రి పినతండ్రి బిడ్డలు. నాలుగు వీధులవతలే వాళ్ళిల్లు. గణపతి తండ్రికి ఒక రైసు మిల్లుంది, కొన్ని మిల్లుల్లో షేరున్నాయి కూడా.

రత్న పుట్టినప్పటినుంచీ గణపతి పెళ్ళాం రత్నే అనుకునే వాళ్ళు పెద్ద వాళ్ళు. సిగ్గుపడటం నేర్చుకున్నప్పటి నుంచీ రత్న గణపతిని మనసులోనే ఆరాధిస్తూ వచ్చింది.

ఎప్పుడన్నా సరదాపడి రెండుజడలు వేసుకుని నైలాన్ చీర కట్టుకుని వాళ్ళింటికెళ్ళేది రత్నమాల.

'కాలేజి అమ్మాయిని ఇమిటేట్ చేస్తున్నావేమిటోయ్' వేళాకోళానికి ఏడిపించేవాడు గణపతి.

'వాళ్ళను ఇమిటేట్ చెయ్యాల్సిన ఖర్మ నాకేం?' కళ్ళు ఎరుపు చేసుకుని రోషంగా చూసేది రత్న.

'ఈ థర్డుఫారమ్ గ్రాడ్యుయేట్కి ఇంత సివిలిజేషన్ ఎప్పట్నుంచా అని?' మరింత అల్లరిగా నవ్వేసేవాడు గణపతి. ఆపిల్ల ఉడికిపోయే కొలదీ అతనికి మరింత సరదా అనిపించేది. అతను ఎక్కిరించే కొలదీ రత్నకి ఉక్కురోషం ఆగేది కాదు. ముక్కు ఎగబీలుస్తూ గబగబ రెండుజడలు విప్పేసేది. ఆ అమ్మాయి ధోరణికి విస్తుపోయిన ఆ అబ్బాయి నొచ్చుకుంటూ 'పిచ్చిపిల్లా! ఇంత చిన్న పరిహాసానికే కోపమొచ్చిందా నిన్ను అనకపోతే ఎవర్ని అంటాను' అంటూ, రత్న వద్దంటున్నా వినకుండా ఆ పిల్లకి తిరిగి రెండుజడలు అల్లేసేవాడు. ఈ దృశ్యం చూసిన గణపతి తల్లి నవ్వుతూ 'ఆసి బడవా ఆ మూడుముళ్ళూ పడకుండానే మావాణ్ణి నీ చెంగుకి కట్టేసుకుంటున్నావా' అనేది. 'ఛీ పో అత్తా, మీ అబ్బాయి నెవరూ చేసుకొన్నారు' గణపతిని క్రీగంట చూస్తూ పెదవి విరిచేది రత్న.

## No. 62 - 18 CLUES

(1) Action is the pivot around which revolves the dialectic of the ideal and the **Actual / Practical**

(2) A will to **Civilization / Perfection** has existed, has never ceased to exist perhaps.

(3) Injustice and **Corruption / Exploitation** are amongst us, merely because we ourselves haved failed to resist their first inroads

(4) Among the factors that go to the building of a nation, **Education / Religion** is the one which is the most important, which is the foundation as well as the erown of the national life

(5) The crisis of our era is essentially **Emotional / Moral**

(6) We wax so passionate about systems of book-keeping that we forget that behind the figures three are **Faces / Facts**

(7) Nothing can expunge the right of the individual to be **Free / Happy.**

(8) There can be no **Happiness / Progress** for any of us unless it has been won for all.

(9) It is **Hate / Hunger** that drives people to desperation and to the destruction of all that has been bulit up for ordered progress

(10) **The Heartless / Homeless** man is the restless and unhappy man, for ever seeking what he cannot find

(11) No **Lie / Luck** ever lasts!

(12) It is easy to make a habit of **Living / Lying**

(13) Planned progress is necessary for effective social **Reform / Revolution.**

(14) In every man the primary **Social / Survival** instinct is nicely, though hot equally balanced against the primary aggressive instinct

(15) People all over the earth are beginning to realize more and more that there is a very intimate connection between **Strength / Truth** and freedom

(16) We are all living, so to speak, in a vast ocean of **Thought / Time**

(17) On every side look where we may, we see an almost brutal dominance of **Waste / Wealth**

(18) **Wealth Wisdom** is a very elusive thing and difficult to seize, And yet sometimes it comes suddenly and unawares

**గమనిక:** పైక్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనది ఒక్కొక్క క్లూ యందలి పదములు అక్షరవరుసక్రమములో వ్రాయుబడినది. క్లూలయందు మొదటి పదములు అక్షర వరుస క్రమములో నున్నవి ఈ కొటేషనులు యే పుస్తకము నుండి తీసుకొన్నది అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిటక్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

## లిట్‌క్విజ్ నెం. 61 — 18 క్లూలు

1. కర్మ, ఆదర్శం మరియు వాస్తవం/వ్యవహారం యొక్క ద్వంద్వమందు తిరుగు చుండే కీలు త్రిప్పేచీల.

2 సభ్యత/పూర్ణతకోసం ఇచ్ఛ నిలిచియున్నప్పుడు బహుశా దాని (ఉనికి) అస్తిత్వం ఎప్పటికీ విడిపోదు!

3. అన్యాయం మరియు భ్రష్టాచారం/శోషణ మనలో గలవు, ఎందుకనగా కేవలం మనం స్వతహా వాటి ప్రథమ ఆక్రమణను ఎదుర్కొనజాలకపోతిమి,

4. రాష్ట్ర నిర్మాణమందు ఏ యంశములు ఉపయుక్తమైనవో, వాటిలో శిక్ష/ధర్మం చాల ముఖ్యమైనది. అది రాష్ట్రీయ జీవనానికి మూలం మరియు కిరీటంకూడ అయివున్నది

5. నవ యుగంలో సంకటం బావనాత్మక/నైతిక సారరూపమై యున్నది.

6. మనం జమాఖర్చు లెక్కలు తయారుచేసే విధానంలో ఎంతో తీవ్ర ఉద్రేకులవగాతాము, అసలు అంకెల వెనుక ఆకృతులు/యదార్థములు ఉంటాయనే అంశం మరచిపోతాము.

7. వ్యక్తికిగల స్వతంత్రంగా/సుఖంగా వుండే అధికారమును ఏదిన్ని ప్రతిరోధింప జాలదు.

8. సుఖం / వికాసం ఎల్లరికోసం సాధింపబడక పోయినచో మనలో ఎవ్వరికి లభించదు.

9. జనలను నిరాశకు మరియు వ్యవస్థిత అభివృద్ధి కోసం సేకరించిన దానినంతయు నాశమొనర్చుటకు నడిపించేది ద్వేషం / క్షుద్బాధయై వున్నది

10. నిర్దయుడు / గృహహీనుడు అయిన మానవుడు తనకు లభించని దానికోసం సర్వదా ఆశించుచుండే మనశ్శాంతిలేని, దుఃఖమైన మానవుడు.

11 ఎట్టి అనృతం / భాగ్యం సదా నిలిచియుండదు!

12. జీవించుటకు / అనృత మాడుటకు అలవాటుపడుట సులభం.

13 సార్థకమైన సామాజిక సంస్కారము/క్రాంతి నిమిత్తం నియమబద్ధ వికాసం అవసరం.

14. సమాన రూపమున గాకపోయినా, బాగుగా ప్రధాన సామాజిక / జీవించే ప్రతిమానవు యందు నుప్రధానఆక్రమిక వృత్తికి ప్రతిగాసంతులితమై యున్నది

15. ప్రపంచమంతటా జనులు అత్యధికంగా శక్తి / సత్యం మరియు స్వతంత్రతలలో చాల సన్నిహిత సంబంధం గలదని గ్రహింప నారంభించారు.

16 అట్లు జెప్పుకోవటంతో మనమందరమూ చింతన / కాలంయొక్క విశాల సాగరంలో జీవించుచున్నాము.

17. మనం ఏవైపుచూచినా అన్ని వైపులా మనం అతివ్యయ / సంపదయొక్క దాదాపు నిరంకుశ అధిపత్యమును గమనిస్తున్నాం.

18 సంపద / వివేకము చాల శ్రమకరమైనది మరియు లభ్యం దుర్లభం అయినప్పటికీ ఒకకొక్కప్పుడు అది అకస్మాత్తుగాను తెలియకుండా లభిస్తుంది.

## అందని తారకలు

'అలా చూస్తూవుండు మామయ్య సవ్యంగా చేస్తాడా సరే, లేకపోతే క్రిష్ణుడు రుక్మిణి నెత్తుకెళ్ళినట్లు ఎత్తుకుపోయి పెళ్ళి చేసుకోవడం ఖాయం' ఉద్రేకంగా అనేవాడు గణపతి.

కాని వాళ్ళకేం తెలుసు? మానవ నిర్ణయాలు దైవాధీనాలని...

గణపతిని కాదని తండ్రి పై సంబంధాలు గాలిస్తుంటె రత్నమాల తల్లడిల్లిపోయింది. ఆ బాధను బైటికి గ్రక్కే సాహసం లేక లోపల యిముడ్చుకోలేక నరకయాతన అనుభవించేదామె తండ్రిని ఎదిరించే ధైర్యం లేదు గణపతిని మర్చిపోలేదు; తల్లిముందు కన్నీరు కార్చినా ఆ కన్నీటికి ఫలితమే వుండదు. రుక్మిణినిలా ఎత్తుకుపోతాను అని గప్పాలు కొట్టిన తను ఈ సమయంలో ఎలా ఊరుకుంటున్నాడు? తను ఏకాస్త సహాయం చేసినా చాలు అని ఆ క్షణాలకోసం ఎదురు చూసే రత్నకు గణపతినుంచి ఎటువంటి సహాయమూ లభించలేదు. రత్నకి సంబంధం కుదిరింది అని తెలిసినప్పటి నుంచీ గణపతి అజ లేకుండా పోయాడు 'నేను ప్రాణం వున్న బొమ్మను నాకు బొమ్మకు తేడా లేదు. మనం పెట్టిన చోట కదలకుండా వుంటుంది బొమ్మ. నిల్చో అంటే నిల్చుంటుంది, కూర్చో అంటె కూర్చుంటుందీ బొమ్మ, అంతే తేడా నాకూ ఆ బొమ్మకూను నన్ను క్షమించు గణపతి, జీవితంలో అపురూపమైన ఈ కోర్కెనూ తీర్చుకోలేకపోయాను' అని లోలో లే వాపోయింది రత్న నూరేళ్ళ పంటయిన పెండ్లి గాడా తన కోర్కె ప్రకారం జరిపించుకోలేకపోయింది చివరకామె

లభించిన జీవితానికే క్రమబద్ధురాలనౌతాను అనుకుందామె. భర్త తనతో మనసు విప్పి మాట్లాడుతాడని కాపురాన్ని నందన వనంలా చేసుకోవాలని ఉవ్విళ్ళూరాడే రత్నకు దానిలో ఏ అనుభూతి లభించలేదు భర్త డబ్బు సంపాదన తప్పించి మరో ధ్యాస లేని మనిషి. అటువంటి జడపదార్థాన్ని తనవైపు ఆకర్షించుకోవాలంటె చాల కష్టం రత్నమాలకి రోజులు యాంత్రికంగా జరిగిపోతున్నాయి.

ఆసక్తి, అనురక్తి లేని జీవితం నిశ్శబ్దంగా గడిచిపోతున్నది.

వరసగా ఇద్దరూ ఆడపిల్లలే పుట్టారు 'అయ్యో! ఇద్దరూ ఆడపిల్లలేనా? ప్చ్...!' అని సానుభూతి చూపెట్టారు చుట్టాలు. వాళ్ల సానుభూతికి వళ్లు మండిపోయింది రత్నకి 'ఏం? నా పిల్లలకేం లోటొచ్చింది? మొగపిల్లవాడు ఉద్ధరించేదేవిటి ఆడపిల్ల ఉద్ధరించందీ ఏవిటి? ఈరోజుల్లో ఆడామగా సమానమే! సానబెట్తేకాని రత్నమైనా ప్రకాశించదు వీళ్లిద్దర్నీ రెండురత్నాలు చేస్తాను. తీరని నా కోర్కెల దాహాన్ని వీళ్లల్లో పండించుకుంటాను వీళ్లు నా కూతుళ్లు అనిపించుకుంటాము' పిల్లల భవిష్యత్తుకి బంగారు పునాదులు వేస్తూ ఊహాలోకాల్లో తేలిపోతూ మురిసిపోయేది రత్న. సంతోషకరము, ఆనందప్రదమైన భవిష్యత్తునే అంతా వూహించుకుని మురిసిపోతారు. వూహించిన భవిష్యత్తు దుఃఖపూరితంగా మారితే ఆ మనిషి ఆవేదనకి అంతే వుండదు

తన జీవితంలో తీరనికోర్కెలు పిల్లల ద్వారా అయినా తీర్చుకోవాలని రత్నమాల ఆశయం. ఆమె కోర్కెలు విన్న భర్త 'పిచ్చిదానా మనచేతుల్లో ఏమి లేదే అంతా ఆ విధి నిర్ణయం ప్రకారమే జరుగుతుంది, అన్నీ జరిపించేవాడు వాడే' రత్నకి విశ్వాసం కుదిరేది కాదు, తన కోర్కెలకు నాయనమ్మ, తండ్రీ అవరోధాలు కల్పించబట్టే అవి తీరకుండా పోయాయి. నా పిల్లలకా బాధలేదు వాళ్లు చదువుతానం అంటే ఎంతవరకైనా చదివించగలదు, ఆ శక్తి వుంది తనకి, అనే ధీమా వుంది పట్టుదల వుంది ఇంక లేనిదేవిటి? ఇదీ ఆమె ఆత్మవిశ్వాసం.

పెద్దపిల్ల మనోరమ చిన్నతనంలోనే గ్లాసులో నీళ్లు పోసి వో చీపురుపుడక వేసి తెచ్చి 'అమ్మ ఇంజీషనే' అని చేతి మీద చురుక్కున పొడిచేది. వుల్లి గుచ్చుకుని బాధనిపించినా వాళ్ల భవిష్యత్తు వాళ్లచేష్టలమీదే ఆధారపడి వుంటుంది అనే అభిప్రాయంగల రత్న లోలోపలే పొంగిపోతూ 'దాన్ని తప్పకుండా డాక్టర్నీ చదివించాలి. డాక్టర్లకుండే చురుకుదనం, సహనం అన్నీ వున్నాయి దీనిలో,' అనుకుంటూ ఆ పిల్లని ఒళ్లోకి లాక్కుని 'నీవు పెద్దదానివయ్యాక నిజం ఇంజక్షనే ఇద్దువుగాని అమ్మా' అని చెక్కిళ్లు ముద్దు పెట్టుకునేది. అందుకు తగ్గట్టుగానే సన్నగా పొడుగ్గా దంతపు బొమ్మలా వుండేది మనోరమ. అంత చిన్నపిల్ల అమాంతంగా ఎదిగిపోయి డాక్టరమ్మలా మెడలో స్టెతస్కోపు, చేతికి వాచీ పెట్టుకుని పేషంట్లను చకచక చూస్తూ ప్రిస్క్రిప్షను రాసిస్తున్నట్లు 'ఈ అమ్మాయి ఎవరూ? రత్నమాలగారి అమ్మాయా? అప్పుడే ఎంత పెరిగి పోయింది? ఇంత చిన్నవయసులో ఎంత పెద్దపని చేస్తున్నదే!' అని అందరూ అడుగుతున్నట్లు రాత్రిళ్లు కలలుగని పొద్దుటే లేచి ఇదెప్పుడు నా కోర్కె తీరుతుందో అని నిట్టూర్చేది రత్న

చిన్నపిల్ల హేమలతకు పాటలంటె తగని పిచ్చి రాత్రిపూట తల్లి పాటపాడుతూ నిద్రపుచ్చితేనేగాని నిద్రపోయేది కాదు రేడియోలో సినిమా పాటలు వింటూ వాటి కనుగుణంగా శరీరం కదిలిస్తూ కూడా పాడుతూ పరవశురాలయ్యే ఆ పిల్లను 'ఇది సంగీత విద్వాంసురాలు అవుతుంది తప్పకుండా' అనుకునేది రత్న వాళ్ల భవిష్యత్తు తన చేతిలోనే వున్నది సుమా, అనే నిశ్చయంతో.

తన కాంక్షలు తప్పకుండా నిజమౌతా యన్నట్లు మనోరమ క్లాసులో ఫస్టు మార్కులు తెచ్చుకునేది అన్ని సబ్జెక్టుల్లోనూ 'నేను చదువుకోక పోతేనేం, నా కూతుళ్లు పెద్ద చదువులే చదువుతారు' అనుకునేది రత్న తృప్తి నిండిన మనసుతో. హేమలతకి సంగీతం ట్యూషన్ ఏర్పాటు చేసింది కూడా చదువులో అట్టే చురుకు లేక పోయినా సంగీతంలో మాత్రం చాలా శ్రద్ధ చూపేది హేమ తెల్లవారు జామున నాలుగ్గంటలకే లేచి సంగీతం సాధకం చేస్తూ కూర్చునేది అందుకు అనువుగా వుంటుందని ఆ పిల్లకి ఓగది కూడా కేటాయించింది

ఎస్సెల్సీవరకూ చదువులో మంచి శ్రద్ధ చూపెట్టిన మనోరమ ఎస్సెల్సీలో మందకొడిగా తయారయ్యింది. సరిగ్గా పుస్తకం తాకేదికాదు. అయినా తల్లి రాత్రిపూట, తెల్లవారుజామున పోరగా పోరగా ముక్కుబడిగా పుస్తకాలు ముందేసు కూర్చునేది.

క్వార్టర్లీలో చాల తక్కువ వచ్చాయి మార్కులు. ఆ పిల్ల ప్రోగ్రెస్ చూసి నీరుగారిపోయింది రత్న. 'దీనికేమయ్యింది ఈ సంవత్సరం? ఈ సంవత్సరంకూడా దానిలోనే కూర్చోవాలని ముచ్చట పడుతున్నదా' అని ఆమె ఆరాటం. కాని వినేదెవరు? సినిమాలకు షికార్లకు తరుచూ వెళ్లిపోయేది మనో — అదేమిటే, అంటే 'అబ్బ చదివి చదివి తల వేడెక్కి పోతున్నదమ్మా' అని జవాబిస్తూ దాటుకు పోయేది. అదీ నిజమే, చదివి చదివి మెదడు మొద్దుబారి పోతువుంది, మధ్యమధ్యలో ఈ వినోదాలు లేకపోతే. పిల్లలిద్దరూ స్కూలు కెళ్లిపోయాక పుస్తకాలు చిందర వందరగా పడివున్నాయి వాటిని సర్దుతున్నది రత్నమాల. మనోరమ పుస్తకం తీస్తుంటె అవి జారి కిందపడిపోయి దానిలోంచి ఓకవరు బైటపడింది. 'దీనికి ఉత్తరాలెక్కణ్ణించి వస్తున్నాయబ్బా!' ఆశ్చర్యసంభ్రమాలతో ఆ కవరు తెరిచి దానిని చదివేసింది గబగబ. అది చదువుతుంటేనే ఆమె వదనం వివర్ణమయ్యింది ఆపాదమస్తకమూ కోపంతో దహించుకు పోతుంటే 'ఇదన్నమాట సంగతి. అందుకే ఈమధ్య చదువు ఎగ్గొట్టి షికార్లు ఎక్కువయ్యాయి' అనుకుంది పళ్లుకొరుకుతూ దానికి పట్టుమని పదహారేళ్లన్నా లేవు అప్పుడే ఇది లౌ ఎఫైర్లో పడిందంటె దీని భవిష్యత్తు నాశనమైపోదూ, దీన్ని డాక్టరమ్మగా చేయాలని తను కలలు కంటుంటె ఇది తీరుబడిగా ప్రేమాయణం మొదలు పెట్టిందా? నేను దీనికిచ్చిన అలుసును స్వేచ్ఛని ఇలా దుర్వినియోగం చేస్తున్నదా' కూతురి విచ్చలవిడి ప్రవర్తనకు వో ప్రక్క కోపం ముంచుకొస్తుంటె మరో ప్రక్క నా ఆశలు వాళ్లద్వారా పండించుకోవాలని తపిస్తుంటె 'ఇదిలా చేస్తున్నదే' అనే దుఃఖం ముంచుకొస్తున్నదామెకు

జీవితం వో దారిలో పడ్డాక పెళ్లి ఎలాగూ తప్పదుకాని ఈ వయసులోనే

పెళ్ళిపేరుతో వాళ్ళకోర్కెలకు ఆశయాలకు సంకెళ్ళు వేయడం తన కిష్టం లేదు. తన బాల్యమంతా భయంతో దిగులుతో గడిచిపోయింది. కనీసం మనసులో భావాన్ని యిష్టాయిష్టాలను వ్యక్తం చేసేపాటి స్వతంత్రతకూడా లేని నిరకంగా గడిచిపోయింది. అటువంటి జీవితానికి తన పిల్లలు గురి కాకూడదన్నీ, బ్రతుకంటె భయము, దిగులు కావు. సంతోషానికి, ఉత్సాహానికి కూడా దానిలో చోటు వుంటుందనే సత్యాన్ని తనపిల్లల భవిష్యత్తులో నిరూపింప జేయాలన్నదే తన ధ్యేయంగా వాళ్ళకి పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలనిచ్చింది కాని ఆ స్వేచ్ఛని ఇలా దుర్వినియోగం చేస్తున్నదని తనకేం తెలుసు? నిరాశా నిస్పృహలతో మనసంతా నిండిపోగా మతిపోయిన దానిలా తిరిగిందామె. మనో ఎప్పుడొస్తుందా? జరిగే వ్యవహారం నిజమేనా అని తేల్చుకునేదాక ఆమె ఉద్వేగం ఆగడంలేదు. ఆడపిల్ల చదువు ప్రేమలేఖలు వ్రాయడానికేనా? మరెందుకూ పనికిరాదా? మనసుని కంట్రోల్ చేసుకునే శక్తి ఆడపిల్లకు లేదా? నాకూ ఈ వయసులో అటువంటి తెగింపు చొరవా వుంటె జీవితంలో తీరని కోర్కెలతో తపించి పోయే దానినేనా? ఇలా పరిపరి విధాల పోతున్నది మనసు. 'ప్రేమలో పడినపిల్ల కుదురుగా చదువుతుందా? ఈ సంగతి నలుగురి నోళ్ళల్లో పడకముందే దీన్ని ఎవరికన్నా ముడిపెట్టేస్తే? ఇంత తీపితీపిగా వుత్తరం రాసిన ఆ అబ్బాయి పెళ్ళి అనగానే వెనకడుగేస్తాడేమో? అసలు కులం ఒకటో కాదో? ఈ రోజుల్లో కులాల ప్రసక్తే పోయింది తనలాంటిది కులం అంటూ కూర్చుంటే రాబోయే అప్రతిష్ట మాటో? పోనీ ఆ అబ్బాయినే బ్రతిమాలి ఒప్పిస్తే? ఒప్పుకుంటాడని భరోసా ఏమిటి? ఉత్తరాలు రాసుకునే వరకే నా స్వాతంత్ర్యం. పెళ్ళి పెద్దల అభీష్టప్రకారమే అంటె...' తలా తోక లేని ఆలోచనలతో స్థిమితంలేని మనసుతో ఆందోళన పడుతూనే గడిపిందామె.

ఆ రాత్రి మనోరమని దగ్గర కూర్చోపెట్టుకుని ఆరా తీసింది. పిస్సనభిన

# అందని తారకలు

యిస్తూనే తన సంగతి ఆ అబ్బాయి సంగతి చెప్పేసింది. తనని తప్పనిసరిగా పెళ్ళి చేసుకుంటానని మాటిచ్చాడని, అతనింకా చదువుతున్నాడనీ అరమరికం లేకుండా చెప్పేసిందా పిల్ల. నిన్న మొన్నటిపిల్ల అంత తెగువగా సిగ్గువిడిచి చెప్తుంటె ఆ తల్లే సిగ్గుపడింది. అప్పుడే ఇదెంత పెరిగిపోయిందో నాకే పాఠాలు చెప్తున్నది అని నిర్ఘాంతపడింది. ఇంకేం చేస్తుందామె? కూతురి మనసు చదువు మీద లేదని, దాన్ని బలవంతపెట్టి చదివించినా లాభం వుండదని గ్రహించిన రత్న నెమ్మదిగా భర్తతో అసలుసంగతి చెప్పి పెళ్ళి రైటు చేసుకు రండి ఇంత కంటె గత్యంతరంలేదు, అని తరిమింది అక్కడికి.

'మీ అమ్మాయిని చేసుకోవడం నా కిష్టమే కాని నా చదువు పూర్తవ్వాలి ముందు' కుండ బద్దలుకొట్టినట్లు సమాధాన మిచ్చాడు అబ్బాయి. లౌ లెటర్సు రాసుకోవడానికి అడ్డంలేని చదువు పెళ్ళి కడ్డొస్తుందా? పెళ్ళి చేసుకున్నా నిక్షేపంగా చదువుకోవచ్చు' బోధపర్చబోయిందామె.

'మా అబ్బాయికి ఇంతలో పెళ్ళి చేయదల్చుకోలేదు. వాడికంటె పెద్దమ్మాయిలు ఇద్దరున్నారు. వాళ్ళకైతేగాని వాడి పెళ్ళి తలపెట్టం, పైగా మా అబ్బాయిని విదేశాలు పంపాలని అనుకుంటున్నాము, మీ పిల్లకి మరోచోట చూసుకోండ'ని నిక్కచ్చిగా చెప్పేసారు అబ్బాయి పెద్దలు.

ఇది నేటి చదువుకున్న అబ్బాయిల పరిస్థితి. కంటికి నచ్చిన అమ్మాయితో చొరవగా మాట కలిపి ప్రేమ కలాపాలు సాగిస్తారు— ఆ ప్రేమని వైవాహిక బంధంతో బిగించితే పారిపోతారు.

వాళ్ళు అలా తేల్చేయగానే పై సంబంధాలు గాలించడం మొదలు పెట్టారు రత్న, రత్న భర్తాను. వచ్చిన ప్రతివారూ చదువుని మధ్యలో ఆపేసారేం? అని ఆరా తీసేవారు. అలా చాలా సంబంధాలే కాకుండా పోయాయి. చివరకో సంబంధం వాళ్ళు అడిగిన యక్షప్రశ్నలన్నిటికి అంగీకరిస్తే కుదిరింది. కాని ముహూర్తం టైముకి మనోరమ స్లీపింగ్ టాబ్లెట్స్ మింగేసి ఆ బరువుని మీదేసుకోకుండానే జీవితాన్ని ముగించేసుకుంది.

రత్నకి మాతృశోకమే మిగిలింది చివరకు. ఆడపిల్లల చదువులమీదే నమ్మకం పోయిందామెకు. చదువువల్ల సంస్కారం, సరియైన నడవడిక, మంచి చెడు గ్రహించగల శక్తి రావడానికి బదులు మరింత అజ్ఞానంలో పడుతున్నారు ఆడపిల్లలు. పక్కదార్లు తొక్కడం ఉద్రేకంతో కాలుజారడం, జారిన కాలుని తీసుకోలేక బ్రతుకుని అంతం చేసుకోవడం ఇదే బోధిస్తున్నది ఆడపిల్లకు చదువు. జీవన పుష్పం పూర్తిగా వికసించి సౌరభం వెదజల్లకుండగానే మొగ్గలోనే నేల రాలిపోయే కుసుమ సుమాలేన్నో? అనుక్షణమూ ఇలా తలపోస్తూ కుమిలి పోయేదామె. మనోరమ బ్రతుకు అలా నాశనమై పోయిందని హేమను స్కూలు మానిపించి వేసిందామె. హేమ 'నేను చదువుకుంటానమ్మా' అని ప్రాధేయపడినా ఆమె మనసు మారలేదు. ఆడ పిల్ల నిశ్చింతగా చదివేపాటి సంస్కారం రాలేదు. మగపిల్లల మనస్తత్వాలు మారితేనేగాని ఆడపిల్లల జీవితాలు సక్రమంగా సాగవు. అంతవరకూ ఈ అనర్థాలు జరిగిపోతూనే వుంటాయి. ఆడపిల్లల భావి జీవితాలు బాగుపడే దెప్పుడో? తన కోర్కెలకు రూపకల్పన చేయలేక పోయిన రత్నమాల గాఢంగా నిట్టూర్చిందామె. అందంగా మెరిసే తారకలు ఊరిస్తూనే వున్నవామెను. ఏదో పక్షి వికారంగా అరుస్తూ గగన నిశీధితో కలిసిపోయింది. ఆలోచనా ప్రపంచాన్నుంచి త్రుళ్ళిపడుతూ లేచింది. రాత్రి చాలా గడిచినట్లు తారకలు మరింత ఉజ్వలకాంతితో మెరుస్తూ ఆకాశమంతా అలుముకుని వున్నాయి సేవ వాని ఆశలా...